మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
ఆదివారం | 20 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 11

## ఎస్.సి, ఎస్.టి సంక్షేమానికి కృషి



8 లో



3 లో

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంతో ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం

పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతస్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంతో ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం

కాలుష్యరహిత సమాజాన్ని నిర్మించడమే మనందరి లక్ష్యం

జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



పి.మీరాహుస్సేన్ ఖాన్

# పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత

-కంచికచర్ల/విజయవాడ,మనం బ్యూరో





8 లో

## ఉపాధ్యాయఎమ్మెల్సీలకు ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు కావాలి

జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి

# ఆయుర్వేదం... ఆరోగ్యానికి అమృతధార

4 లో



ఆరోగ్య ఆంధ్ర నిర్మాణానికి ప్రాచీన విజ్ఞాన సంపద

ప్రతిఒక్కరూ ఆయుర్వేదం విశిష్టతను గుర్తించాలి

దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి

ఘనంగా 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## సేవామూర్తి డాక్టర్ దాసరి కి దక్కిన విజయ డైరీ చైర్మన్ పదవి

- **మంచి మనసు మంచి మనిషి నిస్వార్థ ప్రజాసేవకుడు**
- **మమతల పందిరి అభినందనలు**



**హనుమాన్ జంక్షన్: సెప్టెంబర్ 19 ( మనం న్యూస్):** గన్నవరం ఎమ్మెల్యే, గా పనిచేసిన తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ దాసరి వేంకట బాలవర్ధన రావు కు విజయ డెయిరీ చైర్మన్గా ఎంపికైన సందర్భంగా మమతల పందిరి సేవా సమితి కుటుంబ సభ్యుల తరపున హృదయపూర్వక అభినందనలు లంక రమేష్ తెలియజేశారు. బాలవర్ధనరావు తో నా అనుబంధాన్ని కేవలం ఒక నాయకుడితో ఉన్న పరిచయంగా చెప్పలేను.మమతల పందిరి చేసే సేవ మీద నామీద ఆయన పెట్టుకున్న నమ్మకం మాకు ఒక గొప్ప ప్రోత్సాహం.మమతల పందిరి ఏ సేవా కార్యక్రమం చేపట్టినానేను ఎందుకు రావాలి అని ఎప్పుడూ ఆలోచించలేదు.ఎక్కడ సేవ జరుగుతోంది నేను ఎలా తోడుగా ఉండాలి అనే మనసుతోవస్తారు.ఎన్నో కార్యక్రమాలకు స్వయంగా హాజరై, తన చేతుల మీదుగా సేవ



కార్యక్రమాలను ప్రారంభించి మమ్మల్ని ప్రోత్సహించారు.అయితే నాకు అత్యంత గుర్తుండిపోయేది ఒక్కటేఆయన మా కార్యక్రమాలకు వచ్చినప్పుడు ఒక నాయకుడిగా రాలేదుమాలో ఒక సేవకుడిగా వచ్చారు.మాతో కలిసి నడిచారు.మాతో కలిసి సేవ చేశారు. పదవి ఉన్నప్పుడు దగ్గరగా ఉండటం పెద్ద విషయం కాదు.ఏ ప్రతిఫలం ఆశించకుండా ఒక చిన్న సేవా సంస్థ చేస్తున్న మంచిపనిని నమ్మి దాని వెంట నిలబడటం అదే నిజమైన ప్రోత్సాహం.ఆ నమ్మకాన్ని మమతల పందిరి కుటుంబం ఎప్పటికీ మరిచిపోదు.ఈ రోజు మీరు విజయ డెయిరీ చైర్మన్గా కొత్త బాధ్యతలు స్వీకరించబోతున్న ఈ సమయంలో మీకు నా హృదయం నిండిన కృతజ్ఞతలు.మీరు మాపై ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు మా సేవా ప్రయాణంలో మాతో కలిసి నడిచినందుకు ధన్యవాదాలు. మమ్మల్ని ప్రోత్సహించిన ప్రతి సందర్భానికి ధన్యవాదాలుపదవులు మారవచ్చు బాధ్యతలు మారవచ్చుకానీ మంచి సమయంలో కాదు సేవ అవసరమైనప్పుడు మా పక్కన నిలిచిన మనిషిగా మీ స్థానం మాత్రం మా హృదయాల్లో ఎప్పటికీ మారదు.

## కెమెరా వెనుక నిలిచి.. చరిత్రను ముందుకు చూపి..

- **కనిపించే దృశ్యానికి కళారూపం.. ఫొటోగ్రాఫర్ ప్రతిభకు ప్రతిరూపం**
- **సమాజంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ,సెప్టెంబర్,19,(మనం న్యూస్):** ఒక క్షణాన్ని కెమెరాలో బంధించి, దాన్ని శాశ్వత జ్ఞాపకంగా నిలిపే శక్తి ఫొటోగ్రాఫర్లకు ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఒక క్షణాన్ని శాశ్వతంగా బంధించి ఆ క్షణంలోని భావోద్వేగాన్ని, సంఘటనను, చరిత్రను భావితరాలకు అందించే అద్భుతమైన కళ ఫొటోగ్రఫీ అని పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకం, యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, ఉత్తమ న్యూస్ పిక్చర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించగా మొత్తం 221 ఛాయాచిత్రాల ఎంట్రీలుగా రాగా. వాటిలో 27 ఉత్తమ ఛాయాచిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. వీరికి ఆగస్టు 19న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అతిథులతో కలిసి నగదు బహుమతులు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. వ్యక్తిగత కారణాల వలన కార్యక్రమానికి హాజరై బహుమతులు అందుకోలేక పోయిన విజేతలకు పోటీల్లో పాల్గొన్నవారికి శుక్రవారం కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా



కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రకృతి వైపరీత్యాలు, సామాజిక పరిణామాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలను తమ కెమెరా కళ్లతో ప్రపంచానికి పరిచయం చేస్తున్న ఫొటో జర్నలిస్టుల సేవలు అభినందనీయమని తెలిపారు. వార్తా కథనానికి దృశ్యరూపాన్ని అందించడం ద్వారా ప్రజలకు విషయాన్ని మరింత స్పష్టంగా అర్థమయ్యేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని లక్ష్మీశ చెప్పారు. ఇలాంటి గొప్ప కళను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతిఒక్కరిపైనా ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఐపీఆర్వో కేవీ రమణరావు, డీపీఆర్వో టి నాగేశ్వరరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, ఫొటోగ్రఫీ పోటీల సమన్వయకర్త వీవీ ప్రసాద్, జ్యూరీ సభ్యులు సీనియర్ ఫోటో జర్నలిస్ట్ సీహెచ్ విజయ భాస్కర్, ఫొటో జర్నలిస్టులు కె వి.ఎస్ గిరి, జీవీ నారాయణ, టీవీ రమణ, ఎస్.నాగభూషణం, సీహెచ్. వెంకట్రామయ్య, ఎ. శ్రీనివాసమూర్తి , శ్రీనివాసరావు, శ్రీహరి తదితరులను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సత్కరించి ప్రశంసా పత్రాల ను అందజేశారు.

## నిబంధనల మేరకే నూతన పింఛన్ల మంజూరు



- **అర్హతల పరిశీలనలో ఎలాంటి ఉల్లంఘనలకు తావివ్వరాదు**
- **అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు**
- **జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

**విజయవాడ రూరల్: సెప్టెంబర్ 19,(మనం న్యూస్):** జిల్లాలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న పింఛన్లను ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత అర్హతల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారికి మాత్రమే పింఛన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు-2 కార్యాలయం నందు శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ నూతన పింఛన్లకు సంబంధించిన ఆన్లైన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుల నమోదు, అర్హతల పరిశీలన, సంబంధిత వివరాల నమోదు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ, నూతన పింఛన్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్దేశిత అర్హతలు, ప్రభుత్వ మారదర్శకాలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారుల అర్హతలను సంబంధిత రికార్డులు, అందుబాటులో ఉన్న సమాచారంతో సరిచూసిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హత లేని వ్యక్తులకు పింఛన్లు మంజూరు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పింఛన్ల మంజూరు ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలను, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి ఉల్లంఘనలకు తావివ్వరాదని స్పష్టం చేశారు. నూతన పింఛన్లకు సంబంధించి సెప్టెంబర్ 21వ తేదీలోగా భౌతిక పరిశీలనను పూర్తి చేయాలని, అలాగే సెప్టెంబర్ 24వ తేదీలోగా తదుపరి ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువుల్లో ప్రక్రియ పూర్తయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పింఛన్ల మంజూరు ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు, అర్హతల ఖచ్చితమైన నిర్ధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి కె ఆర్ ఎస్ ఆర్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి, ఆధార్ కోఆర్డినేటర్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ సేవా స్ఫూర్తికి ప్రతిరూపమే

- **ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సేవలు**
- **విద్యా, వైద్య రంగాల అభివృద్ధే ట్రస్ట్ లక్ష్యం**

**మార్కాపురం,సెప్టెంబర్, 19,(మనం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవకు, సమాజ సేవకు ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవాలనే సేవా భావనను ఆయన నిరంతరం ప్రోత్సహిస్తున్నారు. ఆ మహనీయుని సేవా స్ఫూర్తితో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపడుతూ సమాజం పట్ల తన బాధ్యతను చాటుకుంటోంది. ఇందులో భాగంగా ఇటీవల నల్లమల ప్రాంతంలోని కొర్రపోలు తండాలో లీ ఫౌండేషన్ సహకారంతో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించడంతో పాటు



అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. మారుమూల నల్లమల ప్రాంతంలో నివసించే గిరిజనులకు వైద్య సేవలను చేరువ చేయడం ద్వారా ట్రస్ట్ మానవతా దృక్పథాన్ని చాటుకుంది. అయితే ఈ సేవా కార్యక్రమం ఒక్కటే కాదు.. ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ గతంలో కూడా అనేక సందర్భాల్లో తన దాతృత్వాన్ని, సేవా భావాన్ని చాటుకుంది. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నడక మార్గంలో వెళ్లే శివభక్తులు ప్రయాణ సమయంలో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తోంది. వేలాది మంది భక్తులకు అవసరమైన సమయంలో వైద్య సహాయం అందిస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తోంది. అలాగే కరోనా మహమ్మారి సమయంలోనూ ట్రస్ట్ కీలకమైన సేవలు అందించింది. ప్రజల ఆరోగ్య భద్రతతో పాటు వైద్య సిబ్బంది రక్షణను దృష్టిలో ఉంచుకుని శానిటైజర్లు, ఎన్ 95 మాస్కులు, వైద్య సిబ్బందికి అవసరమైన పిపిఇ కిట్లను ఉచితంగా అందించింది. విపత్కర పరిస్థితుల్లో సమాజానికి అండగా నిలిచి తన సామాజిక బాధ్యతను నిర్వర్తించింది. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సహాయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్టు ఉత్తమ సేవా పురస్కారంతో సత్కరించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతుల మీదుగా చారిటబుల్ ట్రస్ట్ వైస్రాయి చైర్మన్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఈ



పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో సేవా భావాన్ని, సమాజం పట్ల బాధ్యతను, అవసరంలో ఉన్నవారికి అండగా నిలిచే మానవతా దృక్పథాన్ని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో.. ఆ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ప్రజలకు సేవలను అందించడం అభినందనీయం. గిరిజనుల ఆరోగ్యం నుంచి శివభక్తులకు వైద్య సహాయం వరకు, కరోనా సమయంలో వైద్య రక్షణ సామగ్రి అందించడం నుంచి నిరంతర సామాజిక సేవల వరకు.. ప్రతి కార్యక్రమంలోనూ మానవతా విలువలకు ప్రాధాన్యత ఇస్తూ ట్రస్ట్ తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. సేవే లక్ష్యంగా.. మానవతే మార్గంగా.. సమాజ సంక్షేమమే ధ్యేయంగా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.



# పర్యావరణాన్ని కాపాడుకోవడం

# అందరి బాధ్యత

**స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంతో ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం**

**పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతస్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంతో ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం**

**కాలుష్యరహిత సమాజాన్ని నిర్మించడమే మనందరి లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**






(కంచికచర్ల,విజయవాడ,మనం బ్యూరో): పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని,కాలుష్య రహిత సమాజమే మన ముందున్న లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. కంచికచర్ల మండలం మున్నలూరు గ్రామంలో శనివారం జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిత ఆంధ్ర - శీతల ఆంధ్ర అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి కుటుంబం తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ప్రతి ఇంటిలోనే తడి, పొడి చెత్తను వేరు చేయడం అలవాటుగా మార్చుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని తెలిపారు. విస్తృతంగా మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవడం ద్వారా రాష్ట్రాన్ని హరిత ఆంధ్ర - శీతల ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, పరిశుభ్రమైన పరిసరాలను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాల్లో ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని కల్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కేవలం పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి కుటుంబం, ప్రతి గ్రామస్తుడు దీనిని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి సేకరించే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు. ఇళ్ల పరిసరాల్లోనూ, బహిరంగ ప్రదేశాల్లోనూ చెత్త వేయకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన పారిశుద్ధ్య వ్యవస్థను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం క్రమం తప్పకుండా జరిగేలా సంబంధిత సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు కూడా చెత్త సేకరణ సిబ్బందికి సహకరిస్తూ, తడి, పొడి చెత్తను వేరు చేసి అందించాలని సూచించారు. చెత్తను రహదారుల పక్కన, కాలువల్లో, ఖాళీ ప్రదేశాల్లో వేయడం వల్ల పరిసరాలు కలుషితమై ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అందువల్ల బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్యం, ఆహ్లాదకరమైన జీవన పరిస్థితులు కల్పించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణను ప్రజలు తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని, ప్రతి కుటుంబం తమ ఇంటి నుంచే పరిశుభ్రతకు శ్రీకారం చుట్టాలని జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మున్నలూరు గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, గ్రామ పరిసరాల పరిశుభ్రత, కిచెన్ గార్డెన్స్ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటి చెత్త సేకరణ విధానం, చెత్త వేర్పాటు, పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు, గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించి, అవసరమైన చోట్ల తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థ నిరంతరం సమర్థవంతంగా కొనసాగేందుకు అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తమ ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేరు చేయడం, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ఉండడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలను నాటి సంరక్షించడం వంటి చర్యలను పాటించాలని సూచించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆరోగ్యకరమైన జీవన వాతావరణంతో తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మున్నలూరు గ్రామ రైతు చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారుచేసి వినియోగించడం ద్వారా పొందుతున్న లాభాలను సబాముఖంగా వివరించారు. తొలుత జిల్లా కలెక్టర్, పర్యావరణాన్ని పరిరక్షించడానికి, తల్లులను గౌరవించడానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ 'ఏక్ పేడ్ మా కే నామ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామంలో స్వయంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి టి.సీతామహాలక్ష్మి, నందిగామ ఆర్డీవో గడ్డిపాటి అనిల్ కుమార్, డిఎల్డివో బి.లక్ష్మి కుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, తహసిల్దార్ నరసింహారావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో కానీ బాబు, గ్రామ ప్రత్యేక అధికారి అప్పారావు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు మున్నలూరు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# ధనియాల మిల్లుల్లో తనిఖీలు



**▶▶ కృత్రిమ రంగుల కల్తీపై అనుమానం**

**▶▶ అరుదైన రీతిలో రూ.18.20 లక్షల విలువైన 14 వేల కిలోల ధనియాల స్వాధీనం**

ప్రకాశంజిల్లా,సెప్టెంబర్,18,(మనం న్యూస్): ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలోని ధనియాల ప్రాసెసింగ్ మిల్లుల్లో ఆహార భద్రతా శాఖ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ సంచాలకులు అరుణ్బాబుతో కలిసి ప్రకాశం జిల్లా ఆహార భద్రతా శాఖ అధికారులు బి. వేణుగోపాలరావు, శివతేజ ఈ తనిఖీలు చేపట్టారు. తొలుత శ్రీ గణపతి ఎంటర్ప్రైజెస్లో తనిఖీలు చేయగా కృత్రిమ ఆహార రంగులు కనిపించడంతోపాటు, ధనియాల గింజలకు కృత్రిమ రంగులు కలిపి ఉండొచ్చన్న అనుమానం వ్యక్తమైంది. అలాగే అధిక మోతాదులో గంధకం పొగతో శుద్ధి చేసినట్లు కూడా అనుమానం వచ్చింది. దీంతో అధికారులు నమూనాలను సేకరించి, అనుమానిత ధనియాల నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. 210 ప్యాకెట్లు, ఒక్కోటి 40 కిలోల చొప్పున మొత్తం 8,400 కిలోల ధనియాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి అంచనా విలువ రూ.10,92,000. అనంతరం సత్యశేష ఎంటర్ప్రైజెస్లో తనిఖీలు నిర్వహించారు. ఇక్కడ కూడా ధనియాల గింజలకు కృత్రిమ ఆహార రంగులు కలిపి ఉండొచ్చన్న అనుమానంతో ఒక నమూనాను సేకరించి, అనుమానిత నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. 140 ప్యాకెట్లు, ఒక్కోటి 40 కిలోల చొప్పున మొత్తం 5,600 కిలోల ధనియాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి అంచనా విలువ రూ.7,28,000.రెండు మిల్లుల్లో కలిపి 350 ప్యాకెట్లలో 14,000 కిలోల ధనియాల నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం అంచనా విలువ రూ.18,20,000. ఇందులో శ్రీ గణపతి ఎంటర్ప్రైజెస్ నుంచి 8,400 కిలోలు, సత్యశేష ఎంటర్ప్రైజెస్ నుంచి 5,600 కిలోలు ఉన్నాయి. ఈ మేరకు అధికారులు శనివారం ఒక ప్రకటన జారీ చేశారు

## ప్రయోగశాలలకు నమూనాలు

తనిఖీల సందర్భంగా సేకరించిన అమలు నమూనాలను గుర్తింపు పొందిన ఆహార పరీక్షా ప్రయోగశాలకు విశ్లేషణ కోసం పంపించారు. ప్రయోగశాల పరీక్షల్లో ధనియాల్లో అనుమతిలేని కృత్రిమ ఆహార రంగులు ఉన్నాయా, గంధకం అవశేషాలు అనుమతించిన పరిమితికి మించి ఉన్నాయా వంటి అంశాలను పరిశీలించన ున్నారు. ప్రయోగశాల నివేదికలు, తనిఖీల్లో లభించిన ఇతర వివరాల ఆధారంగా ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006, దాని కింద రూపొందించిన నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నారు. అనుమతి లేని కృత్రిమ రంగులు లేదా అధిక మోతాదులో గంధకం అవశేషాలు ఉన్న ధనియాలు లేదా వాటితో తయారైన పదార్థాలను తీసుకోవడం వల్ల కొంతమందిలో కడుపు సంబంధిత సమస్యలు, అలర్జీ, శ్వాసకోశ ఇబ్బందులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా సున్నితమైన ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారిలో ప్రభావం ఎక్కువగా ఉండవచ్చు. అయితే వాస్తవ ఆరోగ్య ముప్పు ఏ పదార్థం ఉందో, దాని పరిమాణం ఎంత ఉందో ప్రయోగశాల పరీక్షల్లో తేలిన తర్వాతే నిర్ధారించగలమని అధికారులు స్పష్టం చేశారు.

# సర్-2026 ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రోల్ అబ్జర్వర్ యం. వి.శేషగిరి బాబు



**విజయవాడ,సెప్టెంబర్,19,(మనం న్యూస్):** సర్-2026లో భాగంగా రోల్ అబ్జర్వర్ యం. వి.శేషగిరి బాబు ఐఎయస్ శనివారం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని తూర్పు నియోజకవర్గంలో మొగల్రాజపురంలోని బోయపాటి మాధవరావు పాఠశాలను, సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి జరుగుతున్న సర్-2026 ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో సర్-2026లో భాగంగా చేపడుతున్న ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియను అధికారులు, బీఎల్వోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన ఓటర్ల నమోదుకు వచ్చిన దరఖాస్తుల వివరాలు, ఆయా దరఖాస్తులు ఎందుకు వచ్చాయి, ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓటర్లను ఏ కారణాల ఆధారంగా తొలగించారు, ఓటర్ల షిఫ్టింగ్ ప్రక్రియను ఏ విధంగా చేపడుతున్నారు అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత దరఖాస్తులు, రికార్డులను పరిశీలించి సర్ ప్రక్రియలో చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ పర్యటనలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, ఆర్డీఓ వెన్నెల శ్రీను, జోనల్ కమిషనర్లు కే. షమ్మీ, కే. ప్రభుదాస్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ఎంఆర్ఓ లక్ష్మి, బీఎల్వోలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాతో మహిళా ఉత్పత్తులకు విస్తృత మార్కెట్

**▶▶ డిజిటల్ మార్కెటింగ్పై మహిళలకు అవగాహన కల్పించాలి**

**▶▶ తీసుకోవాల్సిన జాగ్రత్తలు పైనా అప్రమత్తం చేయాలి**

**▶▶ డీఆర్డీఏ సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా జి.లక్ష్మీశ సూచన**



**విజయవాడ రూరల్, సెప్టెంబర్,19,(మనం న్యూస్):** స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేస్తున్న ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ను కల్పించడంతో పాటు, వారిలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను డిజిటల్ మార్కెటింగ్ వైపు ప్రోత్సహించేందుకు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని డీఆర్డీఏ సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి రైజ్ కేంద్రంలో 100 మంది డీఆర్డీఏ సిబ్బందికి సోషల్ మీడియా వినియోగం, డిజిటల్ మార్కెటింగ్ ప్రత్యేక వర్క్షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో డా. ఎన్. అపర్ణ రామకృష్ణారావు (ప్రాజెక్ట్ హెడ్, ఎక్స్ ఎల్ ఆర్ ఐ సీజీఈఐఎల్, న్యూఢిల్లీ), ఎం.శ్రావణి పాల్గొని సోషల్ మీడియాపై 360 డిగ్రీల కోణంలో అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఆహార ఉత్పత్తులు, హస్తకళలు, సంప్రదాయ ఉత్పత్తులు, ఇతర వస్తువులను సోషల్ మీడియా వేదికల ద్వారా వినియోగదారులకు చేరువ చేయడం ద్వారా వారి వ్యాపార పరిధిని పెంచుకునే అవకాశం ఉందని... ఈ నేపథ్యంలో ఉత్పత్తుల నాణ్యత, ప్యాకేజింగ్, ఫొటోగ్రఫీ, ఉత్పత్తి వివరాల ప్రచారం, వినియోగదారులతో నేరుగా అనుసంధానం వంటి అంశాలపై డిజిటల్ వేదికలను వినియోగించుకునే విధానం పై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## క్షేత్రస్థాయి సిబ్బందే డిజిటల్ మార్పుకు వారధి:

శిక్షణ పొందిన సిబ్బంది కేవలం సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలతో కలిసి పనిచేస్తూ వారి ఉత్పత్తులను డిజిటల్ వేదికలపై ఎలా పరిచయం చేయాలి, వినియోగదారులను ఎలా చేరుకోవాలి, వ్యాపారాన్ని ఎలా విస్తరించుకోవాలి అనే అంశాలపై మార్గనిర్దేశం చేయాలన్నారు. ఈ క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పైనా అప్రమత్తం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు తమ ఉత్పత్తులను స్థానిక మార్కెట్లకే పరిమితం చేయకుండా, విస్తృత వినియోగదారుల వర్గానికి పరిచయం చేసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు అందుతున్న ఆర్థిక, వ్యాపార అవకాశాలకు డిజిటల్ మార్కెటింగ్ మరింత బలం చేకూర్చనుందని.. ఉత్పత్తుల విక్రయాలు పెరగడం ద్వారా మహిళల ఆదాయ అవకాశాలు మెరుగుపడటంతో పాటు, స్థానిక స్థాయిలో చిన్నతరహా వ్యాపారాలు అభివృద్ధి చెందేందుకు ఇది దోహదపడనుందన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదం.. ఆరోగ్యానికి అమృతధార



**▶▶ ఆరోగ్య ఆంధ్ర నిర్మాణానికి ప్రాచీన విజ్ఞాన సంపద**

**▶▶ ప్రతిఒక్కరూ ఆయుర్వేదం విశిష్టతను గుర్తించాలి**

**▶▶ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి**

**▶▶ ఘనంగా 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం**

**▶▶ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,సెప్టెంబర్,19,(మనం ప్రతినిధి):** ఆయుర్వేదం కేవలం ఒక వైద్య విధానం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించే భారతదేశ ప్రాచీన విజ్ఞాన సంపద అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర నిర్మాణానికి ఇది ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఆయుష్ శాఖ, డా. ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల, డా. ఏఎల్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి, జిల్లా ఆయుష్ విభాగం, అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ఆరోగ్యకర భవితకు ఆయుర్వేదం ఇతివృత్తంతో ఏర్పాటుచేసిన ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ.. డా. ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల ప్రిన్సిపల్ టి.బుల్లయ్య, డా. ఏఎల్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి సూపరింటెండెంట్ పి.జగదీష్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో వేల సంవత్సరాలుగా ఆయుర్వేదానికి ప్రత్యేక స్థానం ఉందని.. ఆయుర్వేద ప్రాథమిక సూత్రం సమగ్ర ఆరోగ్య సంరక్షణకు మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించడంతో పాటు, వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన జీవనశైలి, ప్రకృతితో అనుసంధానంగా జీవించడం వంటి అంశాలకు ఆయుర్వేదం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో ఆరోగ్య పరిరక్షణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని.. దుష్పరిణామాలు లేని ఆయుర్వేదంలోని ఆరోగ్య సంరక్షణ సూత్రాలు, ఆహార నియమాలు వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించవచ్చన్నారు. ఆరోగ్యవంతమైన ప్రజలు.. ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ఆయుర్వేదం వంటి భారతీయ ప్రాచీన వైద్య విజ్ఞాన సంపదకు తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని.. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్న ప్రియదర్శిని, ఆయుర్వేద ఆసుపత్రుల సీనియర్ వైద్యాధికారులు, యూజీ, పీజీ విద్యార్థులు, సిబ్బంది, ఎన్టీఆర్ జిల్లా ఆయుష్ విభాగం వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీఐలో 100కు పైగా అర్జీలు కొట్టివేత




**అనంతపురం జిల్లా కుందుర్పి మండలం బి. గోపాల్ ఎటువంటి సామాజిక ప్రయోజనం లేకుండా తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం సమాచారహక్కు చట్టాన్ని అడ్డం పెట్టుకుని వివిధ శాఖల పీఐఓ అధికారులపై ఏపీ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ లో వేసిన 102 అప్పీళ్లను విచారించి అన్ని అప్పీళ్లను కొట్టివేస్తూ ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్ ఇచ్చిన చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ వజ్జ శ్రీనివాసరావు, రాష్ట్ర సమాచార కమిషనర్ గాజుల ఆదెన్న భవిష్యత్తులో బి. గోపాల్ వ్యక్తిగత ప్రయోజనాలతో వేసే సమాచార హక్కు ధరఖాస్తులను పరిగణనలోకి తీసుకోవద్దు: అధికారులకు స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ సూచనలు.**

**అమరావతి, సెప్టెంబర్, 19,(మనం ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్, ప్రధాన సమాచార కమిషనర్ వజ్జ శ్రీనివాసరావు మరియు రాష్ట్ర సమాచార కమిషనర్ గాజుల ఆదెన్న సమక్షంలో బి. గోపాల్, కదరంపల్లి, కుందుర్పి, అనంతపురం జిల్లా వారు దాఖలు చేసిన యస్.నెం.1639 అఫ్ 2023 మరియు అనుబంధంగా ఉన్న మొత్తం 102 ఆర్టీఐ అప్పీల్ కేసులను బ్యాచ్ కేసులుగా విచారించి తుది ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం జిల్లా కుందుర్పి మండలం కదరంపల్లి కి చెందిన బి. గోపాల్ అనే ఆర్టీఐ అర్జీదారుడు ఎటువంటి సామాజిక ప్రయోజనం లేకుండా తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం సమాచారహక్కు చట్టాన్ని అడ్డం పెట్టుకుని వివిధ శాఖల పీఐఓ అధికారులపై ఏపీ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ లో వేసిన 102 అప్పీళ్లను ఒకే బ్యాచ్ కేసులుగా విచారించి అన్ని అప్పీళ్లను కొట్టివేస్తూ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ వజ్జ శ్రీనివాసరావు, రాష్ట్ర సమాచార కమిషనర్ గాజుల ఆదెన్న లు ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్ పాస్ చేశారు. భవిష్యత్తులో బి. గోపాల్ వ్యక్తిగత ప్రయోజనాలతో వేసే సమాచార హక్కు ధరఖాస్తులను పరిగణనలోకి తీసుకోవద్దని కూడా అధికారులకు స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ సూచనలు జారీ చేశారు. వివరాల్లో కెళితే అనంతపురం జిల్లా కుందుర్పి మండలం కదరంపల్లి కి చెందిన బి. గోపాల్ అనే ఆర్టీఐ అర్జీదారుడు సమాచార హక్కు చట్టం, 2005లోని సెక్షన్ 6(1) కింద వివిధ పౌర సమాచార అధికారులకు అనేక దరఖాస్తులు సమర్పించారు. వాటిపై మొదటి అప్పీళ్లను దాఖలు చేసి, అనంతరం రెండవ అప్పీళ్లు/ఫిర్యాదులను కమిషన్ ముందు దాఖలు చేశారు.ఈ కేసులను 20-08-2026, 09-09-2026 మరియు 15-09-2026 తేదీలలో విచారణకు తీసుకున్నారు. విచారణ తేదీలలో అప్పీలుదారు హాజరు కాలేదు. సంబంధిత పౌర సమాచార అధికారులు మరియు మొదటి అప్పీళ్ల అధికారులు విచారణకు హాజరై తమ వాదనలు వినిపించారు.విచారణ సందర్భంగా, అప్పీలుదారు అనేక సంఖ్యలో సమాచార హక్కు దరఖాస్తులు, మొదటి అప్పీళ్లు మరియు రెండవ అప్పీళ్లు దాఖలు చేసినట్లు అధికారులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. అప్పీలుదారు స్వయంగా సమర్పించిన అఫిడవిట్లో కూడా తాను దాఖలు చేసిన రెండవ అప్పీళ్ల సంఖ్య వేలల్లో ఉన్నట్లు పేర్కొన్న విషయాన్ని కమిషన్ గమనించింది.15-09-2026న జరిగిన విచారణ సందర్భంగా కుందుర్పి డిప్యూటీ తహసీల్దార్, అప్పీలుదారు 2002 సంవత్సరం నుండి ప్రస్తుత సంవత్సరం వరకు దాఖలు చేసిన 300కు పైగా సమాచార హక్కు దరఖాస్తుల పూర్తి సెట్ను కమిషన్ ముందు సమర్పించారు. దీని ద్వారా అప్పీలుదారు అనేక సంవత్సరాలుగా పెద్ద సంఖ్యలో, పునరావృతంగా సమాచార హక్కు దరఖాస్తులు సమర్పిస్తున్న విషయం కమిషన్ గమనించింది. అప్పీలుదారు గతంలో దాఖలు చేసిన దరఖాస్తులు మరియు అప్పీళ్లకు సమాచారం అందించారా అని కమిషన్ ప్రశ్నించగా, సంబంధిత పౌర సమాచార అధికారులు సాధారణంగా రికార్డుల ప్రకారం సమాచారం అందించినట్లు తెలిపారు. అయినప్పటికీ, గతంలో సమాధానాలు అందిన అంశాలపైనే అప్పీలుదారు మళ్లీ మళ్లీ దరఖాస్తులు దాఖలు చేసి, అనంతరం వరుసగా అప్పీళ్లను కొనసాగిస్తున్నట్లు కమిషన్ గమనించింది. అప్పీలుదారు పొందిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ప్రజా ప్రయోజనం కోసం ఏదైనా ప్రజాహిత వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారా అని కమిషన్ ప్రశ్నించగా, అలాంటి పిల్ దాఖలు చేయలేదని అధికారులు తెలిపారు. అలాగే, రైతుల వ్యక్తిగత వివరాలు, ఆస్తులకు సంబంధించిన సమాచారాన్ని కోరుతూ సమాచార హక్కు దరఖాస్తులు దాఖలు చేసి, రైతుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు కూడా అధికారులు ఆరోపణలు చేసిన విషయాన్ని కమిషన్ నమోదు చేసింది. అప్పీలుదారు దాఖలు చేసిన అనేక ఆర్టీఐ దరఖాస్తుల్లో రోజువారీ పత్రికల్లో వచ్చిన వార్తలకు సంబంధించిన ఫిర్యాదులపై యాక్షన్ టెక్ రిపోర్ట్స్ కోరినట్లు కమిషన్ గమనించింది. అనేక సందర్భాల్లో మూడవ వ్యక్తుల ఫిర్యాదులు మరియు వారి సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని కోరినట్లు కూడా పరిశీలించింది. అప్పీలుదారు తన దరఖాస్తుల్లో తనను మాజీ కమిషనర్ గా పేర్కొన్నట్లు కమిషన్ గమనించింది. అయితే, సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోరే హక్కు ప్రతి పౌరుడికి వ్యక్తిగతంగా కల్పించబడిన హక్కు. ఏదైనా సంఘం లేదా కమిటీకి అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడు లేదా ఇతర హోదాలో ఉన్నానని పేర్కొనడం ద్వారా ఆ దరఖాస్తుకు చట్టపరంగా ప్రత్యేక హోదా లేదా ప్రాధాన్యత లభించదని కమిషన్ స్పష్టం చేసింది.

## సమాచార హక్కు చట్టం పరిధి

కమిషన్ ప్రధానంగా పరిశీలించిన అంశం ఏమిటంటే, ఒక వ్యక్తి వందలాది సంఖ్యలో ప్రశ్నలు, ప్రశ్నావళి తరహా అంశాలతో ఆర్టీఐ దరఖాస్తులు దాఖలు చేసి, వాటన్నింటికీ పౌర సమాచార అధికారి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉందా అని కమిషన్ పేర్కొంది . సమాచార హక్కు చట్టం ప్రజా అధికార సంస్థ వద్ద ఇప్పటికే ఉన్న లేదా దాని ఆధీనంలో ఉన్న సమాచారాన్ని పొందే హక్కును కల్పిస్తుంది. అయితే, పౌర సమాచార అధికారి కొత్త సమాచారాన్ని సృష్టించడం, వివిధ రికార్డుల నుండి సమాచారాన్ని విస్తృతంగా సేకరించి కొత్త రూపంలో తయారు చేయడం, విశ్లేషణ చేయడం, ఊహాత్మక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం లేదా అపరిమిత ప్రశ్నావళికి సమాధానాలు ఇవ్వడం వంటి బాధ్యత ఆర్టీఐ చట్టం వహించదని కమిషన్ స్పష్టం చేసింది.అయితే, దరఖాస్తులు పెద్ద సంఖ్యలో ఉన్నాయనే కారణంతో ఒక పౌరుడి సమాచార హక్కు చట్టబద్ధమైన హక్కు పూర్తిగా రద్దు అవుతుందని కూడా కమిషన్ పేర్కొనలేదు. కమిషన్ వివిధ న్యాయస్థానాలు మరియు కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన పలు తీర్పులను పరిశీలించింది. తదితర తీర్పుల్లో సమాచార హక్కు చట్టాన్ని ప్రజా సంస్థలపై అనవసరమైన భారంగా మార్చడం, పునరావృతమైన మరియు విస్తృతమైన సమాచార అభ్యర్థనల ద్వారా పరిపాలనా వనరులను అసమానంగా వినియోగించడం వంటి అంశాలపై న్యాయస్థానాలు చేసిన పరిశీలనలను కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. సుప్రీంకోర్టు సిబియస్ఈ కేసులో, ప్రజా అధికార సంస్థ వద్ద ఉన్న మరియు అందుబాటులో ఉన్న సమాచారాన్ని పొందే హక్కు ఆర్టీఐ చట్టం కల్పిస్తుందని, అయితే రికార్డులో లేని సమాచారాన్ని కొత్తగా సేకరించి లేదా రూపొందించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రజా అధికార సంస్థపై లేదని స్పష్టం చేసిన విషయాన్ని కమిషన్ ప్రస్తావించింది.అలాగే,గోవా కేసులో డాక్టర్ కేసులో బాంబే హైకోర్టు, ఒక చర్య ఎందుకు జరిగింది లేదా ఎందుకు జరగలేదు అనే దానికి కారణాలు లేదా సమర్థనలు కోరడం, సాధారణంగా ఆర్టీఐ చట్టంలోని సమాచార పరిధిలోకి రాదని పేర్కొన్న విషయాన్ని కమిషన్ పరిగణించింది.కమిషన్ పరిశీలనలో, అప్పీలుదారు దాఖలు చేసిన అనేక దరఖాస్తులు సమాచారాన్ని పొందడం కంటే ఫిర్యాదుల పరిష్కారం, వివరణలు, చర్యలపై ప్రశ్నలు, యాక్షన్ టెక్ రిపోర్ట్స్ ఊహాగానాలు, వ్యక్తిగత ఫిర్యాదులు మరియు మూడవ వ్యక్తులకు సంబంధించిన అంశాల చుట్టూ తిరుగుతున్నట్లు గుర్తించింది.

## పునరావృత దరఖాస్తులపై కమిషన్ పరిశీలన

ఒకే లేదా దాదాపు ఒకే అంశంపై గతంలో సమాచారం అందించిన తరువాత కూడా మళ్లీ మళ్లీ ఆర్టీఐ దరఖాస్తులు, మొదటి అప్పీళ్లు మరియు రెండవ అప్పీళ్లు దాఖలు చేయడం వల్ల ప్రజా అధికార సంస్థలతో పాటు సమాచార కమిషన్ సమయం మరియు వనరులపై అదనపు భారం పడుతుందని కమిషన్ పేర్కొంది.ఆర్టీఐ చట్టం పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు రూపొందించిన ప్రయోజనకరమైన చట్టం అయినప్పటికీ, దానిని అంతులేని ఉత్తరప్రత్యుత్తరాలు, పునరావృత ప్రశ్నలు, వ్యక్తిగత ప్రయాజనాల కోసం లేదా ప్రజా అధికారుల సాధారణ విధులకు ఆటంకం కలిగించే విధంగా ఆర్టీఐ చట్టాన్ని ఉపయోగించరాదని కమిషన్ పేర్కొంది.అప్పీలుదారు వేల సంఖ్యలో కేసులు పెండింగ్లో ఉన్నాయని, సమాచార కమిషన్ మరియు ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై కేసులను ఉద్దేశపూర్వకంగా పరిష్కరించడం లేదని చేసిన ఆరోపణలను కూడా కమిషన్ పరిశీలించింది. అయితే, కమిషన్ రికార్డుల ప్రకారం అప్పీలుదారు పెండింగ్లో ఉన్న అన్ని అప్పీళ్లను విచారణకు తీసుకుని పరిష్కరించిందని, పరిశీలన తేదీ నాటికి కేవలం 47 అప్పీళ్లు మాత్రమే విచారణకు పెండింగ్లో ఉన్నాయని నమోదు చేసింది.ఒకవైపు ఎక్కువ సంఖ్యలో అప్పీళ్లు పెండింగ్లో ఉన్నాయని ఆరోపిస్తూ, మరోవైపు వాటి పెండెన్సీ తగ్గించేందుకు కమిషన్ రోజుకు 30-40 కేసులను విచారణకు తీసుకోవడాన్ని ప్రశ్నించడం పరస్పర విరుద్ధమైన వైఖరని కమిషన్ పేర్కొంది.అప్పీలుదారు కమిషన్ మరియు అధికారులపై చేసిన కుమ్మక్కు, ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం వంటి ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పించలేదని కమిషన్ పేర్కొంది. భవిష్యత్తులో కమిషన్ లేదా దాని అధికారులపై నిరాధారమైన, అవమానకరమైన లేదా తీవ్రమైన ఆరోపణలు చేయకుండా తగిన సంయమనం పాటించాలని అప్పీలుదారును కమీషన్ హెచ్చరించింది.

## అప్పీలు దారు డబ్బుల డిమాండ్కు సంబంధించిన ఆరోపణలు

అప్పీలుదారు ఆర్టీఐ దరఖాస్తుల ద్వారా వ్యక్తిగత వివరాలు, రైతుల భూములు మరియు ఆస్తులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, సంబంధిత వ్యక్తుల నుండి డబ్బులు డిమాండ్ చేసి వసూలు చేస్తున్నారనే ఆరోపణలను కూడా కమిషన్ పరిగణించింది. కల్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి, అప్పీలుదారుకు డబ్బులు ఇచ్చినట్లు ఆరోపణలు చేసిన వ్యక్తుల పేర్లు, వారు ఇచ్చిన మొత్తాలు, డబ్బులు తీసుకున్నట్లు పేర్కొన్న కారణాలు మరియు సంబంధిత వ్యక్తుల స్టేట్మెంట్లను సమర్పించినట్లు కమిషన్ గమనించింది.ఈ ఆరోపణలు సరైన విచారణలో రుజువైతే, సమాచార హక్కు చట్టంలోని హక్కును దుర్వినియోగం చేసినట్లుగా పరిగణించవచ్చని కమిషన్ పేర్కొంది. అందువల్ల, సంబందిత పోలీసు అధికారులు ఈ ఆరోపణలపై తగిన విచారణ చేపట్టి, ఆరోపణలు రుజువైతే చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవచ్చని కమిషన్ పేర్కొంది. అప్పీలుదారు వద్ద భూములు, నివాస గృహం, ద్విచక్ర వాహనం ఉన్నట్లు మరియు ఆయన డాక్యుమెంట్ రైటర్గా పనిచేస్తున్నట్లు రికార్డుల్లోని సమాచారాన్ని కమిషన్ గమనించింది.అలాగే, ఆయనకు జారీ చేసిన వైట్ రేషన్ కార్డు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలులో ఉన్న అర్హత ప్రమాణాలు పాటించబడ్డాయా అనే అంశంపై కూడా సందేహాలు వ్యక్తమైనందున, జిల్లా కలెక్టర్ సంబంధిత అంశంపై సమగ్ర విచారణ చేపట్టి, అప్పీలుదారు నిర్దేశిత అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నారా, వైట్ రేషన్ కార్డు పొందే సమయంలో ఏవైనా ముఖ్యమైన వాస్తవాలను దాచారా లేదా అర్హత లేని ప్రయోజనాన్ని పొందారా అనే అంశాలను పరిశీలించాలని కమిషన్ ఆదేశించింది.అప్పీలుదారు తన బిపిఎల్/వైట్ రేషన్ కార్డు ఆధారంగా పెద్ద మొత్తంలో సమాచారాన్ని ఉచితంగా అందించాలని కోరిన విషయాన్ని కూడా కమిషన్ పరిశీలించింది. ఈ సందర్భంగా సర్దార్ జీ,భగవాన్ జీ,గుజరాత్,మరియు టిజేంద్రసింగ్ డిల్లీ ప్రభుత్వ కేసుల్లో న్యాయస్థానాలు బిపిఎల్ హోదాను ఆధారంగా చేసుకుని భారీ మొత్తంలో సమాచారాన్ని ప్రజా వ్యయంతో కోరడంపై చేసిన పరిశీలనలను కమిషన్ పరిగణించింది.వేలాది పేజీల పత్రాలను ఫోటోకాపీ చేసి అందించడం వల్ల ప్రభుత్వ యంత్రాంగం యొక్క సమయం, మానవ వనరులు మరియు ప్రజా ధనం భారీగా వినియోగించబడే అవకాశం ఉన్నందున, బిపిఎల్ హోదా పేరుతో అపరిమితమైన మరియు భారీ సమాచారాన్ని ఉచితంగా అందించడం సమాచార హక్కు చట్టం యొక్క ఉద్దేశం కాదని కమిషన్ పేర్కొంది.

## కమిషన్ తుది పరిశీలన

సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి ముఖ్యమైన చట్టబద్ధమైన హక్కును కల్పించినప్పటికీ, ఆ హక్కును బాధ్యతాయుతంగా మరియు చట్టం నిర్దేశించిన పరిధిలో వినియోగించాల్సి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది.ప్రజా అధికార సంస్థల వద్ద ఇప్పటికే ఉన్న, గుర్తించగలిగే రికార్డులు మరియు సమాచారాన్ని పొందడం ఆర్టీఐ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశం. అయితే, ఒకే అంశంపై పదేపదే దరఖాస్తులు దాఖలు చేయడం, ఇప్పటికే ఇచ్చిన సమాధానాలపై మళ్లీ మళ్లీ అప్పీళ్లు దాఖలు చేయడం, వేల సంఖ్యలో ప్రశ్నలను సంధించడం, వివరణలు లేదా ఫిర్యాదుల పరిష్కారాన్ని ఆర్టీఐ ద్వారా కోరడం ద్వారా ప్రజా అధికార సంస్థల సాధారణ పరిపాలనా పనితీరుకు అనవసరమైన భారం కలిగించరాదని కమిషన్ పేర్కొంది.ఇప్పటికే సమాధానం అందిన అంశంపై, గత దరఖాస్తు లేదా సమాధానాన్ని ప్రస్తావించకుండా మళ్లీ దరఖాస్తు చేస్తే, సంబంధిత పౌర సమాచార అధికారి గతంలో ఇచ్చిన సమాధానాన్ని తెలియజేస్తూ, కారణాలతో దానిని తిరస్కరించవచ్చని కమిషన్ పేర్కొంది. ఇదే విధంగా, పునరావృత స్వభావం కలిగిన అప్పీళ్లను మొదటి అప్పీళ్ల అధికారి మరియు కమిషన్ కూడా ఇతర చట్టపరమైన కారణాలతో పాటు తగిన కారణంగా పరిగణించవచ్చని పేర్కొంది.మొత్తంగా, బి. గోపాల్ దాఖలు చేసిన 102 బ్యాచ్ కేసులను సమగ్రంగా పరిశీలించిన కమిషన్, సమాచార హక్కు చట్టం యొక్క ఉద్దేశం పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని సాధించడం కాగా, పునరావృత, విస్తృత, ఫిర్యాదు ఆధారిత మరియు ఇప్పటికే సమాధానమిచ్చిన అంశాలపై వరుసగా దరఖాస్తులు, అప్పీళ్లు దాఖలు చేయడం ద్వారా ప్రజా వనరులను అనవసరంగా వినియోగించే విధానాన్ని చట్టం ప్రోత్సహించదని స్పష్టం చేసింది.కమిషన్, సమాచార హక్కును ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వినియోగిస్తూ, అందుబాటులో ఉన్న రికార్డు సమాచారాన్ని చట్టం నిర్దేశించిన విధానంలో కోరాలని, అదే సమయంలో ప్రజా అధికార సంస్థలు కూడా చట్టప్రకారం అందుబాటులో ఉన్న సమాచారాన్ని పారదర్శకంగా అందించాలని కమిషన్ తన తీర్పులో స్పష్టం చేసింది.

# వేగా జ్యూయలర్స్ నందిగామలో మెగా ఎగ్జిబిషన్




**అకర్షణీయమైన కనువిందు చేస్తున్న డిజైన్లు**
**మగువలు మెచ్చే విధంగా డిస్కౌంట్ అఫర్లు**
**ప్రజలకు మరింత దగ్గరగా వేగా జ్యూయలర్స్**
**మేనేజింగ్ డైరెక్టర్ స్టోర్,సెల్స్ హెడ్ ధనుష్**

**నందిగామ,సెప్టెంబర్,19,(మనం న్యూస్):** మగువలు మెచ్చే విధంగా ,అకర్షణీయమైన డిజైన్లు,డిస్కౌంట్ ధరలకే ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని మేనేజింగ్ డైరెక్టర్,స్టోర్ హెడ్ ధనుష్ తెలిపారు. స్దానిక ఎంజి ప్యాలెస్ లో శనివారం వేగాజ్యూయలర్స్ అద్వర్యంలో రెండు రోజులపాటు మెగా ఎగిజ్జిబిషన్ ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్బంగా కస్టమర్లతోనే నిర్వహకులు జ్యోతిని వెలిగించి ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం అనందంగా ఉందని నిర్వహకులు తెలిపారు. నిర్వహకులు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లో ప్రధానంగా యాంటిక్ జ్యూయలర్స్,టెంపుల్ జ్యూయలరీ,నక్షి ,కుంధన్ వంటి అనేక రకాల మోడల్స్ ను వేగా జ్యూయలర్స్ ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు.మరో వైపు డైమండ్ జ్యూయలరీ మగువలకు నచ్చేవిధంగా డిజైన్లు రూపోందించి ప్రదర్శిస్తున్నామని వివరించారు.నిత్యం వాడే అభరణాల ప్రదర్శన పెద్దఎత్తున అకట్టుకుంది. ఎగ్జిబిషన్ సందర్భంగా వేగా జ్యూయలర్స్ యాజమాన్యం,పౌండర్లు వనమ నవీన్ కుమార్,వనమ సుధాకర్ ప్రత్యేక అఫర్లు,తరుగు వంటి వాటిల్లో 50%డిస్కౌంట్ అందిస్తున్నట్లు అన్నారు. నందిగామలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను అందరు సద్వినియోగం చేస్తుకోవాలని కోరారు. నిభందనల ప్రకారం పలు రకాల స్కీములను వినియోగదారులకు అందుబాటు లో ఉంచామని అన్నారు.










# న్యాయమే గెలిచింది



**సోమేశ్వర స్వామి పుష్కరణీ కి మహర్దశ**

**నందిగామ,సెప్టెంబర్ 19(మనం న్యూస్):** కొన్ని నెలలుగా హిందూ సంఘాలు చేస్తున్న పోరాటం కూడా కోనేరు రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందింది గా తీర్పు ఇచ్చేందుకు కీలక కారణమైంది. రామలింగేశ్వర స్వామి చెందిన పుష్కరిణి ఆయన వశమైంది.ఇక సోమేశ్వర స్వామి పుష్కరిణి పనులు ప్రారంభం అవబోతున్నాయి.కోనేరు చుట్టూ ఉన్న ఆక్రమణ తొలగింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఆర్ ఎస్ నెంబర్ 518 లో1. 25 సెంట్లు సోమేశ్వర స్వామి పుష్కరిణి పై ఉన్న ఆక్రమణదారులు కలెక్టర్ కోర్టులో వేసిన అప్పీలను తిరస్కరించింది.తహసిల్దార్, ఆర్డీవో ఇచ్చిన ఆక్రమణ తొలగింపు పై ఆదేశాలు జారీ చేశారు.దేవస్థానానికి అనుకూలంగా జిల్లా కలెక్టర్ తీర్పు వెల్లడించారు.కోనేరుని ఎన్నో సంవత్సరాల ఆక్రమించు కొని ఉన్న ఆక్రమణదారులకు కోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. కోనేరును చుట్టూ ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఆక్రమణ తొలగించాలని వంశ పారంపర్య ధర్మకర్త రాజా వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ పలుమార్లు హైకోర్టుని ఆశ్రయించారు. ఎన్నో సంవత్సరాల పోరటం తర్వాత హైకోర్టు నందిగామ ఆర్డిఓ కోర్టుకు బదలాయించి, ఆర్డీవో కోర్టు నుండి కోనేరు ఆక్రమణ పై తుది తీర్పు జిల్లా కలెక్టర్ ఇవ్వాలని ఆదేశించింది హైకోర్టు.

# జగ్గయ్యపేటలో పలువురిని పరామర్శించిన సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 19 మనం న్యూస్:** జగ్గయ్యపేట పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సీతారాంపురం ప్రాంతానికి చెందిన వాసా సాంబశివరావు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకొని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని, ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా డాక్టర్స్ రోడ్కు చెందిన చిట్టిపోతుల సత్యనారాయణ తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని, వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కోదాడ రోడ్డులోని శాంతినగర్కు చెందిన సనకా మురళి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని, ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సామినేని ఉదయభాను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**చిన్నారిని ఆశీర్వదించిన సామినేని**

జగ్గయ్యపేట మండలం షేర్ మొహమ్మద్ పేట గ్రామానికి చెందిన మోరే వినోద్ కుమార్తె పుష్పాలంకరణ వేడుకలకు సమయాభావం కారణంగా హాజరు కాలేక పోయిన ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను శనివారం వారి నివాసానికి వెళ్లి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో పలువురు జనసేన నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.



# కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలి



▶▶ పెనుగంచిప్రోలు మండల ఎన్నికల సన్నాహక సమావేశంలో తన్నీరు నాగేశ్వరరావు

పెనుగంచిప్రోలు: సెప్టెంబర్ 19 మనం న్యూస్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, పార్టీ శ్రేణులు సైనికుల్లా క్రమశిక్షణతో, ఐక్యంగా పనిచేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు గ్రామంలోని రాధాకృష్ణ కళ్యాణ మండపంలో శనివారం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు పొన్నం కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఏ గ్రామాన్నీ వదలొద్దు.. ప్రతి గ్రామంలో పార్టీ అభ్యర్థులు పోటీ చేయాలి అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థులు పోటీ చేసేలా నాయకులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పనిచేయాలని తన్నీరు నాగేశ్వరరావు సూచించారు. ఎక్కడా ఏకగ్రీవాలకు తావులేకుండా పార్టీ బలాన్ని ప్రతి గ్రామంలో చూపించాలని అన్నారు. ఎంపీటీసీ, పంచాయతీ, జడ్పీటీసీ సహా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై ప్రతి రచ్చబండలో చర్చ జరగాలి.కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామస్థాయిలో ప్రజల ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి గ్రామంలో రచ్చబండ తరహాలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరుపై గ్రామాల్లో విస్తృతంగా చర్చ జరగాలని, ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తమయ్యేలా పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు.

### నాడు జగన్ సంక్షేమం.. నేడు ప్రజల కష్టాలు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరోసారి ప్రజలకు వివరించాలని తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. పేదలు, మహిళలు, వృద్ధులు, రైతులు, విద్యార్థులు తదితర వర్గాలకు గత ప్రభుత్వ హయాంలో అందిన సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ, ప్రస్తుత పరిస్థితులతో ప్రజలు స్వయంగా బేరీజు వేసుకునేలా వివరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాన్ని విస్తృతంగా చేపట్టి, సభ్యత్వ కార్డులను మంజూరు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులతో పండుగ వాతావరణంలో సభ్యత్వ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచుకుని, గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు.పెన్షన్లపై ప్రజలకు వాస్తవాలు వివరించాలి.పెన్షన్ల విషయంలో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, తమ పార్టీ చేస్తున్న విమర్శలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా పింఛన్లు పార్టీ, కుల, మత భేదాలు లేకుండా అర్హత ఆధారంగా అందించామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల పంపిణీపై ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను గ్రామాల్లో చర్చించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

### ప్రతి ఎంపీటీసీ.. ప్రతి పంచాయతీ.. ప్రతి జడ్పీటీసీపై వైఎస్ఆర్ సీపీ జెండా ఎగరాలి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఎంపీటీసీ, ప్రతి పంచాయతీ, ప్రతి జడ్పీటీసీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని తన్నీరు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.రాబోయే రోజులు మనవే అనే నమ్మకంతో కాదు.. ప్రజల్లోకి వెళ్లి, ప్రజల సమస్యలపై పోరాడి, కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి విజయాన్ని సాధించాలి అని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల స్థాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు అండగా ఉంటామని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వూట్ల నాగమణి, ఎంపీపీ మార్కపుడి గాంధీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పి.యల్.సి ఇండస్ట్రి యల్ ఆటో మేషన్

# ఐదు రోజుల వర్క్‌షాప్



మైలవరం సెప్టెంబర్ 19 మనం న్యూస్ : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ.ఈ.ఈ విభాగం వారు మరియు ఇండ్ వెల్ ఆటోమేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 నుండి 19 వరకు నిర్వహించిన ' పి.యల్.సి ఇండస్ట్రియల్ ఆటోమేషన్ ' ఐదు రోజుల వర్క్షాప్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హిమాన్షు కుమార్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ వర్క్షాప్లో భాగంగా, హిమాన్షు కుమార్ కంట్రోల్ ఆర్కిటెక్చర్ ఆఫ్ పి .ఎల్ .సి,లాడర్ డయాగ్రమ్, టైమర్స్, కౌంటర్లు, జి.ఎక్స్ డెవలపర్ సాఫ్ట్ వేర్, స్కాడా టాగ్ క్రియేషన్ మరియు కోడ్ సిస్ వంటి అంశాల పై అవగాహన మరియు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు ప్రస్తుత రోజుల్లో అన్ని పరిశ్రమలలో ఆటోమేషన్ వాడకం చాలా వేగంగా పెరుగుతోందని పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ విద్యార్థులు పి ఎల్ సి మరియు ఎస్ సి ఎ డి ఎ వంటి సాంకేతికతలపై అవగాహన పెంచుకోవడం ద్వారా 'ఇండస్ట్రీ-రెడీ ప్రొఫెషనల్స్' గా మారడానికి సహాయ పడుతుందని తెలియజేశారు. ఈ. ఈ. ఈ. విభాగాధిపతి పి. శోభారాణి పి ఎల్ సి నేర్చుకోవడం వల్ల ఎలక్ట్రిక్ స్కూటర్లు, కంట్రోల్ సిస్టమ్స్ వంటి రియల్ టైమ్ పరికరాలలో ఆటోమేషన్ ఎలా ఉపయోగ పడుతుందో విద్యార్థులకు వివరించారు. పరిశ్రమలలో తలెత్తే సమస్యలను త్వరితగతిన గుర్తించి, పరిష్కరించే నైపుణ్యాలు పెంపొందుతాయని చెప్పారు. ఈ వర్క్షాప్లో పాల్గొన్న విద్యార్థిని , విద్యార్థులకు అస్సెస్మెంట్ పరీక్షను నిర్వహించి అనంతరం విద్యార్థులకు అప్రిసియేషన్ మరియు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఆంజనేయులు నాయక్ మరియు జి.తబిత లు కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు.




# క్లీన్ ఆంధ్ర, గ్రీన్ ఆంధ్ర. అనే థీమ్ పై గుంటూరులో ప్రత్యేక అవగాహనా



గుంటూరు సెప్టెంబర్ :19 (మనం న్యూస్ ప్రతినిధి )స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (ఎస్ ఏ ఎస్ ఏ) కార్యక్రమం భాగంగా ప్రతి నెల మూడవ శనివారాన్ని అవగాహనా కార్యక్రమాల రోజుగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహిస్తున్నది. ఈ నేపథ్యంలో, 19 సెప్టెంబర్ 2026 నెలకు సంబంధించి క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర.అనే థీమ్ పై గుంటూరులో ప్రత్యేక అవగాహనా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, గుంటూరు ప్రాంతీయ కార్యాలయం మరియు మున్సిపల్ కార్పొరేషన్ అప్పర్ ప్రైమరీ స్కూల్ 22వ లైన్, నల్లచెరువు, గుంటూరు సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా ఏ పి పి సి బి గుంటూరు జిల్లా పర్యావరణ ఇంజనీర్ ఎండి. నజీనా బేగం, ఎస్ ఏ ఎస్ ఏ, థీమ్ పై ప్రసంగిస్తూ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో పరస్పర చర్చ నిర్వహించి, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర జీవన విధానాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు (క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర) అంశంపై అవగాహన కల్పించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత,ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు,వ్యర్థాల వేరు చేయడం,పచ్చదనం పెంపొందించడం,నీటి సంరక్షణ మరియు సుస్థిర జీవన విధానాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎస్ ఏ ఎస్ ఏ థీమ్ పై వివిధ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు స్టీల్ వాటర్ బాటిళ్లను బహుమతులుగా అందజేశారు. పునర్వినియోగ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడం,ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని తగ్గించడం మరియు పర్యావరణహిత అలవాట్లను విద్యార్థుల్లో పెంపొందించడం ఈ బహుమతుల ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఏపిపిసిబి గుంటూరు జిల్లా పర్యావరణ ఇంజనీర్ ఎండి. నజీనా బేగం మాట్లాడుతూ, క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర. అనేది కేవలం పరిశుభ్రత కార్యక్రమం మాత్రమే కాకుండా, పరిశుభ్రమైన పరిసరాలతో పాటు పచ్చదనం,స్వచ్ఛమైన గాలి,నీటి సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణను సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యతాయుతమైన జీవన విధానమని తెలిపారు.విద్యార్థులు చిన్న వయస్సు నుంచే పర్యావరణహిత అలవాట్లను అలవర్చుకుని, వాటిని తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజంలో కూడా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. 'ప్రతి ఒక్కరి చిన్న ప్రయత్నమే పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్, పచ్చని ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పెద్ద అడుగు' అని పేర్కొన్నారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం,చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి పొడి వ్యర్థాలను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలను నాటడం మరియు వాటిని సంరక్షించడం వంటి చర్యలను విద్యార్థులు తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు దరియా వలి, కె. విజయ్ కుమార్, ఐ టి సి ఎమ్మెస్ కే ఫినిష్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ కే.నారాయణ, శైలజ, పర్యావరణ విద్యా కోఆర్డినేటర్ డి. తిరుపతి రెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించడంతో పాటు, క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర, లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని విస్తృతంగా తీసుకెళ్లారు.

## వెల్ఫేర్ యూత్ ఆధ్వర్యంలో నాలుగవ వినాయక చవితి మహోత్సవములు



గుంటూరు సెప్టెంబర్19(మనం న్యూస్ ప్రతినిధి): వల్లూరి వారి తోట 6 వ లైను జి. ఎస్. ఆర్ .టి క్వార్టర్స్ వెల్ఫేర్ యూత్ వారి ఆధ్వర్యంలో 4 వ వినాయక చవితి మహోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా 14వ తేదీ నుండి 19వ తేదీ వరకు స్వామివారికి అభిషేకాలు ,వేద పండితులచే విశిష్ట పూజలు అందించారు ఉత్సవాల్లో భాగంగా 16వ తేదీ సాంస్కృతిక కార్యక్రమాలు సరస్వతి పూజ నిర్వహించారు. 17వ తేదీ గురువారం భారీ అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఉత్సవాల్లో చివరి రోజు శనివారం లడ్డు వేలం పాట మరియు మేళతాళాలతో , తప్పెట్లతో బాణాసంచా మధ్య స్వామి వారి భారీ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జి. ఎస్ .ఆర్ .టి క్వార్టర్స్ వెల్ఫేర్ యూత్ కమిటీ సభ్యులు, భక్తులు భారీగా పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



పరిపాలన కార్యాలయంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, పుట్టినరోజు సందర్భంగా బ్యాంకు సీఈవో వివిఎస్ ఫణి కుమార్,సీనియర్ అధికారులు, పరిపాలన కార్యదర్శి సిబ్బంది కేక్‌కట్ చేసి చైర్మన్‌కి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
-గుంటూరు,మనం న్యూస్ ప్రతినిధి

## పోరాడితే పోయేదేముంది, బానిస సంకెళ్లు తప్ప

### ప్రత్తిపాడు మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న బలసాని



గుంటూరు ప్రత్తిపాడు సెప్టెంబర్ 19 (మనం న్యూస్ ప్రతినిధి): ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామంలో, మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ' వై.యస్ జగన్ మోహన్ రెడ్డి'ఆదేశాల మేరకు,ప్రత్తిపాడు మండల విస్తృత స్థాయి సమావేశం మరియు పార్టీ పదవుల గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, పలువురు నేతలకు ఐ.డి కార్డులను వారి చేతుల మీదుగా అందచేసిన, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త 'బలసాని కిరణ్ కుమార్'.ఈ సందర్భంగా మాట్లాడుతూ,మండలంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆ బాధ్యతా మరి ముఖ్యంగా పార్టీ పదవులు పొందిన వారందరిపై ఉంటుంది అని అన్నారు.పార్టీకి కార్యకర్తలే బలం అని అన్నారు. పార్టీ గెలుపే లక్ష్యంగా మండలంలో, గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఏకమై స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు దిశగా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో,ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు షేక్ గులాం రసూల్,మరియు ప్రత్తిపాడు మండల, మండల పరిధిలో గల అన్ని గ్రామాల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు కావాలి



గుంటూరు, సెప్టెంబర్ 19 : (మనం న్యూస్ ప్రతినిధి) ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికలలో ఓటరుగా ఉపాధ్యాయులు నమోదు చేసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి తెలిపారు. గతంలో తయారు చేసిన ఓటరు జాబితాను పరిగణనలోకి తీసుకోవడం జరగదని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ కొత్తగా ఓటరుగా నమోదు కావాల్సిందేనని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ కృష్ణ - గుంటూరు ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల ప్రస్తుత హోదా 2027 మార్చి 29వ తేదీన ముగుస్తుందన్నారు. కృష్ణ - గుంటూరు ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల నోటిఫికేషన్ ఈ నెల 28వ తేదీన ఉపాధ్యాయ ఓటరు నమోదు కార్యక్రమానికి బహిరంగ నోటీస్ విడుదల చేయడం జరుగుతుంద న్నారు. అక్టోబర్ 15, 25 తేదీలలో వార్తా పత్రికలు ద్వారా ప్రచురణ రెండు సార్లు జరుగుతుందన్నారు. నవంబరు 6వ తేది వరకు ఓటరు నమోదుకు ఫారం 19 స్వీకరణ జరుగుతుందన్నారు. నవంబరు 25వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా విడుదల, డిసెంబర్ 10వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ, డిసెంబర్ 25వ తేదీ నాటికి అభ్యంతరాల పరిష్కారం జరుగుతుందని వివరించారు. డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా విడుదల జరుగుతుందని చెప్పారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం (ఎస్.ఐ.ఆర్) కింద 1,68,220 నోటీసులు జారీ చేయగా,1,094 మాత్రమే విచారణ పెండింగ్ లో ఉందన్నారు. ఫారం 6 - 12,044, ఫారం 7 - 2,047, ఫారం 8 - 9,085 దరఖాస్తులు అందాయన్నారు. ఇప్పటి వరకూ ఫారం 6 క్రింద అందిన వాటిలో 8,407 దరఖాస్తులు ఓటరుగా నమోదు చేయడం జరిగిందని,370 తిరస్కరించడం జరిగిందని వివరించారు. ఫారం 7 క్రింద అందిన దరఖాస్తులలో 1,899 ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని, మూడు తిరస్కరించడం జరిగిందని చెప్పారు.ఫారం 8 క్రింద అందిన దరఖాస్తులలో 6,859 ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని,608 తిరస్కరించడం జరిగిందని చెప్పారు.బుక్ ఎ కాల్ క్రింద రాష్ట్రంలో అత్యధికంగా వచ్చిన కాల్స్ లో గుంటూరు జిల్లా రెండవ స్థానంలో నిలిచిందన్నారు.ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, ఇ.ఆర్.ఓ లు ఐ.కిషోర్,పద్మావతి, గంగ రాజు, ముఖ్య టౌన్ ప్లానింగ్ అధికారి రాంబాబు, కాంగ్రెసు పార్టీ ప్రతినిధి బోట్ల బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు కంచర్ల శివరామయ్య,ఎన్.ఓంకార్,భారతీయ జనతా పార్టీ ప్రతినిధి వై వి సుబ్బారావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ఆర్.వి.నరసింహా రావు, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి చిరతన గండ్ల వాసు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి వై పిచ్చి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.సి, ఎస్.టి సంక్షేమానికి కృషి : కలెక్టర్ సాయికాంత్ వర్మ



గుంటూరు, సెప్టెంబర్ 19 : (మనం న్యూస్ ప్రతినిధి) ఎస్.సి, ఎస్.టి సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ లేని యానాది కులానికి చెందిన 531 మందిని గుర్తించామని, డొమిసిల్ సర్టిఫికెట్ తహసిల్దార్ నుండి ఇప్పించి ఆధార్ కార్డులు జారీ చేస్తున్నామని చెప్పారు.గిరిజన భవన్ మరమ్మతుల పనులు మంజూరు చేశామని అన్నారు. అంబేద్కర్ భవన్ పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందించుటకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని అన్నారు.జిల్లాలో మార్పు కార్యక్రమం ప్రత్యేకంగా తీసుకున్నామని,ఈ కార్యక్రమంలో వసతి గృహాలు, ముఖ్యంగా ఎస్.సి,ఎస్.టి వసతి గృహాలలో అన్ని వసతులు కల్పించాలని చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఎస్.సి, ఎస్.టి అభ్యర్థులపై జరిగే దాడులపై నిబంధనల మేరకు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.మొత్తం కేసులు, డ్రాప్ చేసిన కేసులు వివరాలు కూడా సమావేశంలో అందించాలని పోలీసు శాఖను ఆదేశించారు. పంచర్ ప్రూఫ్ గ్లౌస్ లు పారిశుధ్య కార్మికులకు అందించుటకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ దుకాణాలు నిబంధనల మేరకు కేటాయించాలని ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. వసతి గృహాలలో మెనూ పక్కాగా,నాణ్యమైన ఆహార పదార్థాలు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలపై వచ్చిన ఆరోపణలపై వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. పంచర్ ప్రూఫ్ గ్లౌస్ లు పారిశుధ్య కార్మికులకు అందించాలని కోరారు.ఎస్.సి, ఎస్.టిలకు మంజూరు చేసిన దుకాణాలు,వారే అనుభవించేటట్లు చూడాలని, లబ్ధిదారులు ఇతరులకు ఇచ్చినా చర్యలు తీసుకోవాలని కోరారు.వసతి గృహాలలో ఆహార పదార్థాలు నాణ్యత మెరుగు పరుచుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి,అదనపు ఎస్పీ జి.వి.రమణ మూర్తి,రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు,తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి,జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి,జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ,జిల్లా సాంఘిక సంక్షేమ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి డి.దుర్గాబాయి,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు, డి.ఎస్.పిలు, కమిటీ సభ్యులు అనురాధ, గుడెపు అశ్వినీ కుమార్,హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి జగనన్న ప్రభుత్వం రావడం ఖాయం: ఇంచార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి



మంగళగిరి, సెప్టెంబర్ 19, మనం న్యూస్: గుంటూరు జిల్లా, మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మంగళగిరి మండల అధ్యక్షుడు నాలి వెంకటకష్ణ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు.ఈ కార్యక్రమంలో ముందుగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమం తరావు, సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, మండల అధ్యక్షుడు నాలి వెంకట కష్ణ పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించా రు.అనంతరం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించి, గౌరవించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన పార్టీ గుర్తింపు కార్డులను సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమం తరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి కార్యకర్తలే మూలస్తంభాలని, గుర్తింపు కార్డులు అందుకున్న ప్రతి ఒక్కరూ మరింత బాధ్యత తో, నిబద్ధతతో పనిచేయా లని పిలుపు నిచ్చారు. గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తుచేయాలని సూచించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేశారు.త్వరలో రానున్న స్థానిక సంస్థలు, కార్పొరేషన్, గ్రామ పంచాయతీ ఎన్నికలను దష్టిలో ఉంచుకుని మండల అధ్యక్షులతో సమన్వయం చేసుకుని ప్రతి గ్రామంలో పర్యటించి, రిజర్వేషన్లకు అనుగుణంగా సరైన అభ్యర్థులను ఎంపిక చేసి విజయం సాధించేం దుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగనన్న ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఐడీ కార్డులు అందుకున్న వారిలో, మంగళగిరి మండల అధ్యక్షుడు నాలి వెంకటకష్ణ, మండల ఉపాధ్యక్షులు బొమ్మ సాంబిరెడ్డి, షేక్ గౌస్, మండల ప్రధాన కార్యదర్శులు మనీష్ కుమార్ (చిన్నారి), సద్దాం హుస్సేన్, మండల కార్యదర్శి షేక్ బాజీ సైదా, కాజా గ్రామ అధ్యక్షుడు బొమ్మ శంకర్ రెడ్డి, కాజా గ్రామ ఉపాధ్యక్షుడు కుక్కమళ్ళ శేషుబాబు, నూతక్కి గ్రామ అధ్యక్షుడు కూర్మారెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షు డు పాత్లవత్ దుర్గా నాయక్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, సోషల్ మీడియా ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో 11వ రోజు గడపగడపకు ప్రజా పోరుబాట



**▸▸ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న తన్నీరు నాగేశ్వరరావు**

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 19 మనం న్యూస్:** జగ్గయ్యపేట పట్టణం 12వ వార్డు విద్యానగర్లో గడపగడపకు ప్రజా పోరుబాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. విద్యానగర్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా 12వ వార్డు విద్యానగర్లో లో-వోల్టేజ్ కారణంగా విద్యుత్ సమస్యలు ఎదురవుతున్నాయని స్థానిక ప్రజలు తన్నీరు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన విద్యుత్ అధికారులతో మాట్లాడి, విద్యుత్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే గడపగడపకు ప్రజా పోరుబాట కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, వార్డు అధ్యక్షులు సుంకర కేశవ, మారిశెట్టి అనీల్, ఆదిమల్లపు అబ్రహం, గుంజ రోశయ్య, స్థానిక నాయకులు దారెల్లి రాజు, గొట్టిపాల బసవయ్య, జక్కులూరి సురేష్, ఎర్రగొర్ల శ్రీనివాస్, గోకుల్, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు అన్నేపాక మురళి, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ బుజ్జి ఆలీ, షేక్ ఫయాజ్, దేవరశెట్టి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో సర్వీస్ ఇనాం భూ బాధితుల క్షోభ యాత్ర

**ఎన్టీఆర్ సర్కిల్ వరసిద్ది వినాయక మందిరం నుంచి బలుసుపాడు రోడ్డు పాత వెంకటేశ్వర స్వామి గుడి వరకు వెనక్కి నడుస్తూ వినూత్న నిరసన**

**ప్రారంభించిన జగ్గయ్యపేట ఏఎంసి చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య**

**మార్కెట్ కమిటీ తరఫున ఈనామ్ భూములపై నిషేధం ఎత్తివేయాలని తీర్మానం చేస్తాం**





**జగ్గయ్యపేట సెప్టెంబర్ 19 మనం న్యూస్:** జగ్గయ్యపేటలో సర్వీస్ ఈనాం భూ బాధితులు శనివారం వినూత్నంగా క్షోభాయాత్ర యాత్రను నిర్వహించారు.పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న వరసిద్ధి శ్రీ వినాయక స్వామి మందిరం నుంచి బలుసుపాడు లోని శ్రీ స్వయం వ్యక్త (పాత) వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు వెనక్కి నడుస్తూ వినూత్నంగా క్షోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రను జగ్గయ్యపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య నల్ల జెండా ఊపి ప్రారంభించారు. యాత్ర మెయిన్ రోడ్డు నుండి గుడి వరకు సాగింది. తొలుత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి, యాత్ర ముగింపులో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.ప్రభుత్వం 2013లో చట్టం చేసి 1956 నుంచి అమలు చేస్తూ లక్షలాది మందిని ప్రభుత్వం బలవంతంగా తిరోగ మనంలోకి నెట్టి వేసిందని రాష్ట్ర సర్వీస్ ఇనాం భూ బాధితుల సంఘం ప్రతినిధులు చింతపల్లి ప్రసాద్ యలవర్తి అచ్యుతరామయ్య, గద్దె సుధీర్, నూకల బాలకృష్ణ వరగాని సుదాకర్ లు విమర్శించారు. 16/2013 చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని 1956 ఇనాం ఆబాలిషన్ యాక్ట్ ను పునరుద్ధరించాలని వారు స్వామిని ప్రార్థించి, తమ భూములపై నిషేధం ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించమని వేడుకున్నారు.

**మార్కెట్ కమిటీ తరఫున ఈనామ్ భూములపై నిషేధం ఎత్తివేయాలని తీర్మానం చేస్తాం:యాడ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య**

జగ్గయ్యపేట సర్వీస్ ఈనం భూముల సమస్య తక్షణం పరిష్కరించాలని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య అన్నారు. మల్లెల సీతమ్మ కొండయ్య ఈనామ్ సర్వీస్ భూముల బాధితుల శిబిరాన్ని సందర్శించి దీక్షా శిబిరాన్ని ప్రారంభించి వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ తరఫున పాలకమండలి సమావేశంలో సర్వీస్ ఈనం భూ బాధితుల సమస్యను తక్షణం పరిష్కరించాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు. 1956 ఈనామ్ యాక్ట్ ను పునరుద్ధరించి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 12వ రోజు దీక్షా శిబిరంలో శ్రీరామ్ రాజశేఖర్, కంబాల ఫణీంద్ర ,మోటమర్రి అనిల్ కుమార్, పునుగుపాటి పుల్లారావు, షేక్ భాషా సాహెబ్ లు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని కౌన్సిల్ సభ్యురాలు కంచెటి గీతారాణి ప్రముఖ దంత వైద్యులు బొజ్జ సౌమ్య సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# ఘనంగా స్వచ్ఛతా హి సేవ.. లైబ్రరీ ఆవరణలో శ్రమదానం



**పామర్రు సెప్టెంబర్ 19(మనం న్యూస్ ):** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పామర్రు మండల ప్రత్యేక అధికారి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఫణి ధూర్జేటి పేర్కొన్నారు. శనివారం పామర్రు పట్టణం లోని మూడవ గ్రామ సచివాలయ పరిధిలోమరియు మండల పరిధిలో నల్లగుంట ఏపీఆర్జేసీ గురుకుల పాఠశాలలో 'స్వచ్ఛతా హి సేవ' పక్షోత్సవాల కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని గ్రంథాలయ (లైబ్రరీ) ప్రాంతాన్ని క్లిష్టమైన మురికి కూపంగా (బ్లాక్ స్పాట్) గుర్తించి, ఎంపీడీవో కాండ్రు జ్యోతి డిప్యూటీ ఎంపీడీవో బొమ్మసాని వెంకట సుబ్బారావు తో కలిసి ఆయన పారిశుద్ధ్య కార్మికులు నిర్వహించిన శ్రమదానంలో పాల్గొన్నారు. సిబ్బందితో కలిసి చెత్తను తొలగించి, ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. అనంతరం సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి పి.రామారావు, కార్యదర్శి వెంకటేశ్వరరావు, సచివాలయ కార్యదర్శులు ఆరేపల్లి తిరుమల నిరుసు నరేష్ బి బోసు సానిటరీ అధికారి సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లోకకళ్యాణం కోసం లక్ష్మీ గణపతి హోమం

**▸▸ మా ఆర్ట్స్ అధినేతలు చింతల రవికుమార్ (చంటి), మా మిత్ర మండలి అధినేత చింతల రామారావు (బాబి)**

**▸▸ మా ఆర్ట్స్ గణేష్ ఉత్సవాల్లో ఘనంగా లక్ష్మీ గణపతి హోమం..**

**▸▸ పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**గాంధీనగర్ సెప్టెంబర్ 19 మనం న్యూస్:** విజయవాడలోని న్యూ ఇండియా హోటల్ సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్, మా ఆరట్స్ మరియు మా మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో పది రోజుల గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా న్యూ ఇండియా హోటల్ సెంటర్లో (ఐలాపురం వద్ద) రవిరామ్ ప్రైవేట్ లిమిటెడ్ వేదికగా శనివారం ఉదయం స్వామివారికి నిత్యార్చనలు, శ్రీ లక్ష్మి గణపతి హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాలలో నగర ప్రముఖులు పలువురు స్వామివారి దర్శించుకుని పూజలు చేశారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, మాజీ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి, కాపు జేఏసీ నాయకులు వేల్పుల శ్రీనివాసరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ పురోహితులు మనోహర్ శర్మ, సందీప్ శర్మ వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మా మిత్రమండలి అధినేత చింతల రామారావు (బాబి) సతీమణి ఉదయలక్ష్మి, మా ఆరట్స్ అధినేత చింతల రవికుమార్ (చంటి) సహధర్మచారిణి పద్మజ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మా ఆరట్స్ అధినేత చింతల రవికుమార్ (చంటి) మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలన్న సదుద్దేశంతో పది రోజుల పాటు ప్రత్యేక పూజలు, సంస్కృతి సంప్రదాయాలు వెల్లివిరిసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శనివారం ఉదయం లక్ష్మీ గణపతి హోమం అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు. సాయంత్రం స్వామివారి నిత్యార్చనతో పాటు మహా సుదర్శన సహిత లక్ష్మీనారసింహ శాంతి హోమం నిర్వహిస్తామని తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఈ ఉత్సవాలు నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. మట్టి గణపతిని పూజించడం వల్ల పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను, అన్నప్రసాదాన్ని అందజేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా జగ్గయ్యపేట ను పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దు దాం



**▸▸ జగ్గయ్యపేట మున్సిపాలిటీ స స కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

**జగ్గయ్యపేట: సెప్టెంబర్ 19 మనం న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా జగ్గయ్యపేట ను పరిశుభ్ర నగరంగా చేయి చేయి పట్టి తీర్చిదిద్దామని శాసనసభ్యులు రాజగోపాల్ పిలుపు ఇచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం చిల్లకల్లు రోడ్డులో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర , మున్సిపల్ కమిషనర్ పీవీవీడి ప్రసాద్ రావు , డీఈ శివ కోటేశ్వరరావు , మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. చిల్లకల్లు రోడ్డులో డివైడర్ల మధ్య పెరిగిన పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలగించి డివైడర్లను శుభ్రం చేశారు. అనంతరం బొగన్విల్లీ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ సా స స్ఫూర్తితో జగ్గయ్యపేటను పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రతతో పాటు పచ్చదనం, సుందరీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని, డివైడర్లలో నాటిన మొక్కలను ప్రజలు సంరక్షించాలని కోరారు. కమిషనర్ పీవీవీడి ప్రసాద్ రావు మాట్లాడుతూ, పట్టణంలోని ప్రధాన రహదారులు, డివైడర్లు, డ్రైనేజీలు, బహిరంగ ప్రదేశాల్లో పారిశుధ్య పనులను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశుభ్ర జగ్గయ్యపేట కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలి అని కోరారు. సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే , చైర్మన్, కమిషనర్ ప్రత్యేక పిలుపునిస్తూ, పరిశుభ్రమైన జగ్గయ్యపేట మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, తడి-పొడి చెత్తను వేర్వేరుగా అందించి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. రోడ్లు, డివైడర్లు, పార్కులు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాటిన మొక్కలను సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. మన ఇల్లు మాత్రమే కాదు.. మన వీధి, మన వార్డు, మన జగ్గయ్యపేట కూడా మనదే. పరిశుభ్రతను అలవాటుగా మార్చుకొని స్వచ్ఛమైన, పచ్చని జగ్గయ్యపేట నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్, చైర్మన్ రాఘవేంద్ర, కమిషనర్ ప్రసాద్, అధికారులు, సిబ్బంది కలిసి స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు.

# శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్నవితరణ



గాంధీనగర్, సెప్టెంబర్ 19 మనం న్యూస్: శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు ఆధ్వర్యంలో శనివారం పాత ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది.కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నవితరణ చేశారు. గత ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దాత సానికొమ్ము ప్రసాద్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



నందిగామ,సెప్టెంబర్ 19(మనం న్యూస్): విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఏపిజిబి మగళ్ళు శాఖ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్, మగళ్ళు పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే నిజాయితీ, నైతిక విలువలు, అవినీతి నిరోధక అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రీజినల్ ఆఫీస్ విజిలెన్స్ ఆఫీసర్ రాజ్ కుమార్ గారు, హెడ్ మిస్ట్రెస్ మాధవి లత, జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు, ఏపిజిబి మగళ్ళు శాఖ మేనేజర్ హరిత, సిబ్బంది గౌతమ్, మణికంఠ, సురేష్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా స్థానిక విశ్వకర్మ పెద్దలకు సన్మానం



నందిగామ, సెప్టెంబర్ 19(మనం న్యూస్): విశ్వాన్ని తన ఆలోచన ఆర్కిటెక్ట్ తో నిర్మించిన విశ్వకర్మ జయంతి మోడీ పుట్టినరోజు (సెలరోజుల కార్యక్రమాలు) భాగంగా ఈ సందర్భాన్ని పునస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు బ్రహ్మంగారి దేవాలయంలో స్థానిక విశ్వకర్మ పెద్దలను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోరుగండ్ల నరసింహారావు జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ పట్టణ పార్టీ అధ్యక్షుడు మునగంటి కామేశ్వరరావు చందర్లపాడు నందిగామ రూరల్ మండలాధ్యక్షులు గుత్తా బాలకృష్ణ గంటా వెంకట్రావు ఓబిసి మోర్చ నాయకులు తొర్లికొండ సీతారామయ్య గోనెల సత్యనారాయణ పుట్టినరోజు మాస ఉత్సవాల కన్వీనర్ శ్రీ ఉన్నంగిరిధర్ ఎస్సీ మోర్చ నాయకురాలు గంగోలు జయశ్రీ పట్టణ కార్యదర్శి విజయ్ బిఎల్ఏ వన్ పోసాని గురునాథం రైతు నాయకులు రావూరి రమేష్ స్వామి హరి వంశీ సుభాని నరసింహారావు రాయిడి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనానికి పోలీసులు ఆంక్షలు



కంచికచర్ల సెప్టెంబర్ 19(మనం న్యూస్): కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో వినాయక స్వామి తీసుకుని మీరు కొన్ని ప్రాంతాల్లోకి వెళ్ళకూడదని పోలీసులు అంటున్నారు.మేము వేరే దేశంలో ఉన్నామా అని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కంచికచర్ల పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు.దీనితో కంచికచర్ల పట్టణంలో భారీగా ట్రాఫిక్ జాం అయినది.

# విద్యుత్ సంస్థల్లో 62 ఏళ్ల పదవీ విరమణ వయస్సు పెంపును తక్షణమే అమలు చేయాలి

▸ ఏపీ పవర్ ఎంప్లాయీస్ ఫోరమ్ డిమాండ్





గాంధీనగర్ సెప్టెంబర్ 19 మనం న్యూస్: రాష్ట్రంలో విద్యుత్ సంస్థల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎంఎస్.నం.45 ను తక్షణమే అమలు చేయాలని ఏపీ పవర్ ఎంప్లాయీస్ ఫోరమ్ జనరల్ సెక్రటరీ ఎస్. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.శనివారం విజయవాడ గాంధీనగర్ స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచుతూ విధానపరమైన నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అయితే, ఈ జీవో జారీ అయి ఇన్ని రోజులైనా విద్యుత్ రంగ ఉద్యోగులకు ఆ ప్రయోజనం అందకపోవడం పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి నెల సుమారు 150 నుండి 200 మంది ఉద్యోగులు 60 ఏళ్లకే విరమణ పొందుతున్నారని, ఈజాప్యం వల్ల వారు రెండేళ్లదనపు సేవా కాలాన్ని, పదోన్నతితో కూడిన ఆర్థిక ప్రయోజనాలను కోల్పోతు న్నారని పేర్కొన్నారు. దీనివల్ల ఉద్యోగులు, వారి కుటుంబాల్లో తీవ్రమైన మానసిక, ఆర్థిక ఆందోళన నెలకొందని తెలిపారు.ప్రభుత్వ స్థాయిలో దీని ప్రభావం దాదాపు 1,000 కోట్లుగా ఉంటే, విద్యుత్ సంస్థల అంతర్గత అంచనాల్లో 12,000 కోట్లుగా చూపించడంపై పారదర్శకత ఉండాలని ప్రశ్నించారు.కేవలం జీతాల ఖర్చునే కాకుండా, ఖాళీలు, ప్రమోషన్లు, పెన్షన్లు మరియు సీనియర్ ఉద్యోగుల 30-35 ఏళ్ల అనుభవం వల్ల వచ్చే సంస్థాగత ప్రయోజనాలను కూడా లెక్కించాలన్నారు. ఇంధన శాఖ పరిధిలోని ఆర్ నెడ్ క్యాప్ వంటి ఇతర సంస్థల్లో 62 ఏళ్ల అమలు చేసినప్పుడు విద్యుత్ సంస్థల్లో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. .అవసరమైతే ఉద్యోగుల నుండి 'ఆప్షన్/ విల్లింగ్నెస్ ' స్వీకరించి, కాలపరిమితితో కూడిన స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు.జీవో 45 తక్షణమే విద్యుత్ సంస్థల్లో అమలయ్యేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగతంగా జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎపి ఎంప్లయిస్ ఫోరమ్ అధ్యక్షులు జి. రామకృష్ణుడు,ఎస్. శ్రీనివాస రావు. ఉపాధ్యక్షులు, కె. రాజశేఖర్. ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస రావు.అదనపు కార్యదర్శి ఎపి. ఎంప్లయిస్ ఫోరం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషక ఆహారం ఆరోగ్యం



నందిగామ,సెప్టెంబర్ 19(మనం న్యూస్): అంగన్వాడీ కేంద్రంలో పోషక ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను సూపర్వైజర్ ఇషాత్ వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం సమ కూరుతుంది. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నందిగామ మండలం ఐతవరం, కమ్మవారిపాలెం,నందిగామ మొక్కపాటి కాలనీ అంగన్వాడీ కేంద్రాల్లో సిడిపిఒ లక్ష్మీ భార్గవి పర్యవేక్షణలో మన అంగనవాడి మన బాధ్యత ప్రతిజ్ఞతో 9వ జాతీయ పోషణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం ఆయా అంగన్వాడీ కేంద్రాలలో సూపర్వైజర్లు షేక్ ఇష్రాత్, షేక్ తారాబి, శ్రీలతలు గర్భిణీలు బాలింతలు పోషక విలువలు కలిగిన వైవిధ్య చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం తో పాటు ఎన్నో ఉపయోగాలు తెలిపారు, ఆకుకూరలు పప్పు దినుసులు, పాలు గుడ్లు, చేపలు, వంటి పోషక ఆహారం తీసుకోవడం వల్ల పుట్టే బిడ్డ పుట్టే బిడ్డకు ఆరోగ్యం ఎదుగుదల మేధావివృద్ధి కలుగుతుందని తెలిపారు.. సీజనల్ పండ్లు తీసుకోవడం వల్ల ఉపయోగాలను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు గర్భవతులు బాలింతలు తల్లులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, ఆరోగ్యం పరిరక్షణ పై జాగ్రత్తలు, ఫ్రీ స్కూల్ లో విద్య, ఆటపాటలు చదవటం వ్రాయటం వంటి పుస్తకాలతో పాటు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు గర్భవతులు బాలింతలు తల్లులు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప అభియాన్లో భాగంగా నందిగామ సొసైటీలో మొక్కలు నాటిన కొట్టె హరికృష్ణ



నందిగామ,సెప్టెంబర్19(మనం న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా నందిగామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసిఎస్) ఆవరణలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు సొసైటీ మెంబెర్ ఘంట. వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నందిగామ పీఏసిఎస్ చైర్మన్ కొట్టె హరికృష్ణ (బద్రి) నందిగామ సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో జామ మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు పచ్చని, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజుల పాటు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొక్క నాటడం మాత్రమే కాదు.. దానిని సంరక్షించడం కూడా మన బాధ్యత అని పేర్కొంటూ, నాటిన ప్రతి మొక్కను క్రమం తప్పకుండా సంరక్షించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వాసిరెడ్డి సరస్వతి, సొసైటీ మెంబర్ మరియు బీజేపీ నందిగామ మండల అధ్యక్షులు గంటా వెంకట్రావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కటుకూరి. సుందరావు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గోనెల. సత్యనారాయణ, బిజెపి నాయకులు చిరువామిళ్ల శ్రీనివాసరావు మరియు సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత సర్వేలను వారంలోగా పూర్తి చెయ్యాలి



**గుంటూరు నగర పాలక సంస్థ, సెప్టెంబర్:19 (మనం న్యూస్ ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత సర్వేలను వారంలోగా పూర్తి చేసి, గుంటూరు నగర పాలక సంస్థ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ సచివాలయాల ప్రత్యేకాధికారులను ఆదేశించారు.శనివారం నగర పాలక సంస్థలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో వార్డ్ సచివాలయాలకు ప్రత్యేకాదికారులుగా నియమించబడిన అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, సర్వేలను త్వరితగతిన పూర్తి చేయుటకు తీసుకోవాల్సిన చర్యల పై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,సచివాలయాల్లో కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండుటలేదని పిర్యాదులు అందుతున్నాయని ,కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యదర్శులు విధి నిర్వహణలో బయటకు వెళితే తప్పకుండా వారు మూవ్మెంట్ రిజిస్టర్ లో వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. వార్డ్ ప్రత్యేక అధికారులు వార్డు సచివాలయాల పనితీరును పర్యవేక్షించడంతో పాటు ప్రభుత్వ సర్వేలు,ఎన్నికల పనులు, జనగణన కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ సర్వేలైన ఈకెవైసి, పురమిత్ర సర్వేలు మరియు ఇతర ప్రభుత్వ సర్వేలను వారం రోజుల్లో పూర్తి చేయాలని, అందుకు ప్రత్యేకాధికారులు సచివాలయ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారికి దిశా,నిర్దేశం చేయాలని ఆదేశించారు. సర్వేల నిర్వహణలో సమస్యలేమైనా ఉంటె అధికారులకు తెలియజేయా లన్నారు. కార్యదర్శులు ఎవరైనా విధుల యందు నిర్లక్ష్యం వహిస్తే వారి పై చర్యలకు సిఫారసు చేయాలని ఆదేశించారు. అలాగే నూతన పెన్షన్లకు వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకొని,సదరు దరఖాస్తులను ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే పరిశీలించి అధికారులకు పంపాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రజల నుండి వచ్చే పిర్యాదుల పరిష్కారం పట్ల అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు వాట్సప్ గవర్నెన్స్ గురించి వివరించి, ప్రభుత్వం అందిస్తున్న సేవల గురించి ప్రజలకు తెలియచేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, మేనేజర్ బాలాజీ బాష,వార్డ్ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రతో నగర పారిశుధ్య విధానంలో గుణాత్మక మార్పు కమిషనర్

**గుంటూరు నగర పాలక సంస్థ,సెప్టెంబర్ :19( మనం న్యూస్ ప్రతినిధి):** స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రతో నగర పారిశుధ్య విధానంలో గుణాత్మక మార్పు కమిషనర్ మయూర్ అశోక్రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' (సాసా) కార్యక్రమాల ద్వారా నగర పారిశుధ్య నిర్వహణ విధానంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని గుంటూరు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. శనివారం సాసా కార్యక్రమంలో భాగంగా జిఎంసి హెడ్ వాటర్ వరక్స్ నుండి జాతీయ రహదారి వరకు నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్లో కమిషనర్ పాల్గొని, అనంతరం కార్మికులు,స్థానికులు, అధికారులతో కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల నగరంలోకి వచ్చే ప్రవేశ మార్గాలు అన్నింటి వద్ద ప్రత్యేక పారిశుధ్య పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు.ఆయా ప్రాంతాల్లోని ఫ్లై ఓవర్ల గోడలకు, పిల్లర్లకు ఆకర్షణీయమైన పెయింటింగ్స్ వేయించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు.అదేవిధంగా జాతీయ రహదారి నుండి సర్వీస్ రోడ్లలోకి ప్రవేశించే ప్రధాన పాయింట్ల వద్ద పచ్చదనాన్ని విస్తృతంగా పెంచడంతో పాటు వాహనదారుల సౌకర్యార్థం స్పష్టమైన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని వార్డుల వారీగా వివిధ విద్యాసంస్థల్లో సాసా కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంగా జరిగాయని, విద్యార్థులు,ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని పరిసరాల పరిశుభ్రతకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అలాగే స్వచ్చత హీ సేవాలో భాగంగా అక్టోబర్ 17 వరకు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా,సింగిల్ యోజ్ ప్లాస్టిక్ నిషేదం పాటిస్తూ, పచ్చదనం పెంచుతూ స్వచ్ఛ, నవ గుంటూరు నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు జి.సాంబశివరావు,బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్,ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్ బాబు, ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ చైతన్య, ఎస్ఎస్ లు సాంబయ్య, ఐజాక్,సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.




# గంజాయి మరియు అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్

## రాష్ట్ర వ్యాప్త వజ్ర పహార్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన

**గుంటూరు సెప్టెంబర్:19 (మనం న్యూస్ ప్రతినిధి)** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రామిరెడ్డి తోట ఒకటో లైన్ నుంచి ఓల్ క్లబ్ రోడ్డు వరకు వరకు ఉదయం 06:00 గంటల నుంచి 08:30 గంటల వరకు విస్తృతంగా కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈస్ట్ సబ్-డివిజన్ డీఎస్పీ టీ సీతారాం పర్యవేక్షణలో నిర్వహించిన ఈ తనిఖీల్లో కొత్తపేట లాలాపేట ఓల్ గుంటూరు పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు,సంబంధిత సబ్-ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది, ఎస్టీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.వాహనాల తనిఖీలు - పత్రాల పరిశీలన.కార్డాన్ అండ్ సెర్చ్లో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.వాహనాల పత్రాలను పరిశీలించగా 32 ద్విచక్ర వాహనాలు,3 ఆటోలు సంబంధిత పత్రాలు అసంపూర్తిగా లేదా సక్రమంగా లేనట్లు గుర్తించారు. నిబంధనల ప్రకారం సంబంధిత వాహనాలపై తదుపరి చర్యలు చేపడుతున్నారు.నేరాలకు అడ్డుకట్ట వేయడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం.శాంతిభద్రతలను పరిరక్షించడం ఇటువంటి కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ల ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు.ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 44 కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్. 348, సంకల్పం ప్రోగ్రామ్స్ నిర్వహించి వాటి ద్వారా విద్యార్థులకు విద్యార్థులకు యువకులకు 70,300 మందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, 1000 డ్రగ్స్ రాపిడ్ టెస్ట్ చేయగా 52 మంది పాజిటివ్ రాగ వారిపై తగిన చర్యల తీసుకోవడం జరిగింది. ఇప్పటివరకు 476 కి పైగా గంజాయి.కలిగిన, అమ్మిన వారిపై చర్యలు తీసుకొని అరెస్టు చేయడం జరిగింది. 146 కేజీ డ్రై గంజా, 6.865 కిలోల లిక్విడ్ గంజా, హ్యాష్ 57.33 గ్రామ్స్,ఖ్చ్ఇక్ష్చ్ఛిఊజా టాబ్లెట్స్ 140 సీజ్ చేయడం. జరిగింది.వజ్ర పహార్ లో భాగంగా మాదకద్రవ్యాలపై అవగాహన.కార్డాన్ అండ్ సెర్చ్ అనంతరం వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రగ్స్, గంజాయి,ఇతర మత్తు పదార్థాలు,మత్తు ఇంజెక్షన్లు, మత్తు మాత్రల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, సామాజిక దుష్ప్రభావాలను పోలీసు అధికారులు వివరించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలను వినియోగించడం, కలిగి ఉండటం, విక్రయించడం లేదా అక్రమంగా రవాణా చేయడం వంటి చర్యలకు పాల్పడితే(ఎన్ డి పి ఎస్) చట్టం ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ విక్రయాలు,రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.ప్రజల సహకారంతోనే మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించగలమని అధికారులు పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 150 మంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య, కుటుంబ, సామాజిక ప్రభావాలు,చట్టపరమైన పరిణామాలపై వారికి అవగాహన కల్పించి వజ్ర పహార్ లో 'సంకల్పం' ప్రతిజ్ఞ చేయించారు.నేర నియంత్రణకు నిరంతర చర్యలు.గుంటూరు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నేర నియంత్రణ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా నివారణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి,ప్రజల భద్రత కోసం ప్రత్యేక నిఘా, వాహన తనిఖీలు, కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై సమాచారం అందించి సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పోలీసులు కోరారు.




